LVPEI

So that all may see

L V Prasad Eye Institute

పత్రికా ప్రకటన

## భారతదేశంలోని మొట్టమొదటి అత్యాధునిక ఆఫ్థాల్మిక్ రిసర్చ్ బయోరిపోజిటరీ ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో ప్రారంభం

*ప్రొఫెసర్ క్రొత్తపల్లి రవీంద్రనాథ్ ఆఫ్థాల్మిక్ రిసర్చ్ బయోరిపోజిటరీ*

హైదరాబాదులోని **ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ)** హైదరాబాద్ ప్రాంగణం (కల్లం అంజిరెడ్డి ప్రాంగణం)లో ఇప్పుడు ఒక అత్యాధునిక ఆఫ్థాల్మిక్ రిసర్చ్ బయోరిపోజిటరీ ఉన్నది. **దేశంలో ఈ సౌకర్యం ఉన్న మొట్టమొదటి సంస్థ ఎల్విపిఇఐ.** తిరుపతి ఎస్ వి విశ్వవిద్యాలయ రిటైర్డ్ డీన్ **ప్రొఫెసర్ క్రొత్తపల్లి రవీంద్రనాథ్** ఉదార మద్దతుతో ఈ సౌకర్యం స్థాపించబడింది. ప్రొఫెసర్ రవీంద్రనాథ్ ఎల్విపిఇఐకి దీర్ఘకాల శ్రేయోభిలాషి మరియు సమర్ధకులు.

బయోరిపోజిటరీలు వ్యాధి నిర్మాణాలు, చికిత్సలు మరియు రోగనిర్ధారణలలో భవిష్య పరిశోధనకు సేకరించబడిన మానవ టిష్యూ సేకరణలు. అంతర్జాతీయ ప్రమాణాలకు దీటైన **ప్రొఫెసర్ క్రొత్తపల్లి రవీంద్రనాథ్ ఆఫ్థాల్మిక్ రిసర్చ్ బయోరిపోజిటరీ** సంస్థలోని కార్యాచరణ సముదాయంలో స్థాపించబడింది. ఈ సౌకర్యం క్రయోప్రిజర్వేషన్ (నేత్ర సంబంధిత టిష్యూల నిలవ) కు అవసరమైన -80$^{0}$ సి, -20$^{0}$ సి మరియు 4$^{0}$ సి ఫ్రీజర్లు, స్నాప్ ఫ్రీజింగ్ కొరకు లిక్విడ్ నైట్రోజెన్ మరియు నమూనాలను నిర్వహించడానికి ప్రత్యేకంగా శిక్షణపొందిన సాంకేతిక సిబ్బందివంటి మౌలిక వసతులను కలిగి ఉన్నది.

“ఎల్విపిఇఐలో నేత్రవైద్య పరిశోధనకు మద్దతునివ్వడంలో వారి ఉదార మద్దతుకు మరియు ఉత్సాహకరమైన ఆసక్తికి మేము ప్రొఫెసర్ క్రొత్తపల్లి రవీంద్రనాథ్ కు మేము ఎంతో కృతజ్ఞులం. భద్రపరచబడిన ఈ టిష్యూల అధ్యయనం అంధత్వానికి దారితీసే వ్యాధుల వినూత్న మరియు పురోగమన చికిత్సలకు సహాయపడుతుంది. ఇది (ఎ) అమూల్యమైన రోగి నమూనాల భద్రత మరియు పరిశుద్ధత; (బి) సాధారణ మరియు అరుదైన వ్యాధుల అణుసంబంధిత నిర్మాణాలను మరింత మెరుగుగా అర్ధంచేసుకోవడాన్ని అభివృద్ధి చేయడం, మరియు (సి) అరుదైన కంటి వ్యాధుల నిర్వహణకు సరికొత్త పరిజ్ఞానాలతో ముందుకురావడంలో ఎంతగానో సహాయపడుతుంది,” అన్నారు **డా సయస్ బసు**, నెట్వర్క్ డైరెక్టర్, ప్రొఫెసర్ బ్రియన్ హోల్డెన్ ఐ రిసర్చ్ సెంటర్ (బిహెచ్ఈఆర్సి), ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ. ఈ సౌకర్యం ప్రొఫెసర్ క్రొత్తపల్లి రవీంద్రనాథ్, రిటైర్డ్ డీన్, ఎస్ వి వెటర్నరీ యూనివర్సిటీ, తిరుపతి; ప్రొఫెసర్ గీతా కె వేముగంటి, డీన్, స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్; మరియు డా సుధా ఎస్ మూర్తి, డైరెక్టర్ – క్లినికల్ సపోర్ట్, దాతర్ కాన్సర్ జెనెటిక్స్ సమక్షంలో ప్రారంభించబడింది.

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో పరిశోధన ఎప్పుడూ ఒక అంతర్గత భాగంగా ఉన్నది. ఎల్విపిఇఐలోని ప్రొఫెసర్ బ్రియన్ హోల్డెన్ ఐ రిసర్చ్ సెంటర్ (బిహెచ్ఈఆర్సి) నేత్ర సంబంధిత పరిశోధనలో ఒక అత్యుత్తమ కేంద్రంగా అంతర్జాతీయ గుర్తింపును పొందింది. చూపుకు హాని కలిగించే సమస్యల త్వరిత రోగనిర్ధారణ మరియు మెరుగైన నిర్వహణకు దారితీసే నూతన పరిజ్ఞానాన్ని ఆవిష్కరిస్తూ ఆఫ్థల్మాలజీ మరియు విజువల్ సైన్సెస్ లోని వివిధ అంశాలపై వైద్యులు మరియు శాస్త్రవేత్తల ఒక దృఢమైన బృందం పనిచేస్తున్నది. వివిధ అత్యంత ప్రభావంగల అంతర్జాతీయ పీర్-రివ్యూడ్ జర్నల్స్ లో ఎల్విపిఇఐ 4000కు పైగా ప్రచురణలను ఇప్పటివరకూ ప్రచురించింది. స్టాన్ఫర్డ్ విశ్వవిద్యాలయం నిర్వహించిన ఒక అధ్యయనంలో ప్రపంచ అగ్రశ్రేణి 2% శాస్త్రవేత్తలలో మరియు భారతదేశంనుంచి అగ్రశ్రేణి నేత్ర పరిశోధకులలో ఎల్విపిఇఐ శాస్త్రవేత్తలు పేర్కొనబడ్డారు.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 236 కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 21 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.